# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

ఆదివారం 27 07 2025

సంపుటి 1 సంచిక 88

పేజీలు : 03

UDYAM / TS-09-0148996


## గోవా గవర్నర్ గా అశోకగజపతిరాజు ప్రమాణ స్వీకారం



**దశ, పానాజీ:** గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్ భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.




# అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందజేస్తం

### ఐటీశాఖ, రంగారెడ్డి ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

### ప్రతి సంక్షేమ పథకం ప్రతి ఇంటికి అందజేస్తం : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:**

అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇస్తామని ఐటీశాఖ, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రంగారెడ్డి జిల్లా, పెద్ద అంబర్‌పేట్ తారా కన్వెన్షన్ హాల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐటీశాఖ, అసెంబ్లీ వ్యవహారాల, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి, రోడ్డు డవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డిలు హాజరయ్యారు ఈ సందర్భంగా ఐటీశాఖ, ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కేవలం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలకు 10,050 రేషన్ కార్డులు కొత్తగా మంజూరు చేశామని తెలిపారు. గతంలోసిండికెట్ రాకెట్లు గా ఏర్పడి రేషన్ అమ్ముకుని రీసైక్లింగ్ చేసేవారని దుయ్యబట్టారు.


కాంగ్రెస్ ప్రజాపానలో ప్రతి ఒక్కరికీ 6 కిలోల సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా గత పాలకులు ఒక్కరికీ ఇళ్లు ఇచ్చిన దఖాలాలు లేవని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



ఆధ్వర్యంలో నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలతో మాట్లాడి తుర్కయంజాల్ మున్సిపాలిటీకి రూ.100 కోట్లు, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీకి రూ.50 కోట్లు, అదే విధంగా నియోజకవర్గానికి సంబంధించి ఆర్అండ్ బీ రోడ్లకు సంబంధించి రూ.25 కోట్లలను మంజూరు చేయించుకుని ఈ ప్రాంత అభివృద్ధి

..మిగతా 2వ పేజీలో →

# రంగారెడ్డి జిల్లా బిజెపిలో అంతర్గత విభేధాలు?



- ★ సఖ్యత లేని నాయకత్వంతో ఇబ్బందులు..
- ★ ఒంటెద్దు పోకడలు పోతున్న జిల్లా నాయకత్వం ?
- ★ పోటీ చేసిన ఎమ్మెల్యేలకు దక్కని గౌరవం
- ★ అయోమయంలో కార్యకర్తలు...ఇంకా పూర్తికాని కమిటీలు..

**దశ, రంగారెడ్డి**

రంగారెడ్డి జిల్లాలో బిజెపి పార్టీలో అంతర్గత విబేధాలు, లుకలుకలు ఎక్కువవుతున్నాయి. పార్టీ నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధులకు పార్టీ ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు సరైన సఖ్యత లేక పార్టీ దిక్కుతోచని పరిస్థితిలోకి పోతుందన్న విమర్శలు వస్తున్నాయి. జిల్లా అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి అందర్నీ కలుపుకోవడంలో వెనకంజ లో ఉన్నట్లు సమాచారం. పార్టీలో పని చేసిన వారికి పార్టీలో సముచిత న్యాయం కల్పిస్తామని ప్రకటన చేస్తున్న పార్టీ అధిష్టానం ఇటీవల జరిగిన నియామకాల్లో పార్టీలో వచ్చి పోయిన వారికే ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తుంది అన్న విమర్శలు కూడా ఉన్నాయి. పార్టీలో సస్పెండ్ అయి బయటికి వెళ్లి తిరిగి పార్టీలో ఉన్నత పదవులు అనుభవిస్తున్నారు అన్న ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారు.

## పూర్తికాని కమిటీల నియామకం

ప్రస్తుతం లోకల్ బాడీ ఎన్నికల సమీపిస్తున్న దృష్ట్యా జిల్లాలో అనేక ప్రాంతాల్లో కమిటీలు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయి. పూర్తిస్థాయిలో కమిటీలు పూర్తికాక ఇతర పార్టీ నాయకత్వంతో ఢీకొనలేక బిజెపి పార్టీ డీల పడిపోతుంది అన్న ఆరోపణలు వస్తున్నాయి. జిల్లాలో ఇప్పటివరకు పూర్తి చేసిన కమిటీలను సైతం పూర్తి కమిటీ కాలేదు. జిల్లాలోని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కూడా ఏ ఒక్క కమిటీ పూర్తిగా కాలేదు. అదేవిధంగా షాద్నగర్ నియోజకవర్గం కూడా కమిటీలు పూర్తిగా కాలేదన్న సమాచారం. ఇక్కడే కాకుండా జిల్లాలోని అనేక నియోజకవర్గాలలో కమిటీలు పూర్తికాలేదు. పూర్తిగా అయిన కమిటీలలో కూడా చాలావరకు ప్రజలకు తెలియని వ్యక్తులే ఉండడం, నియమితులైన వారు కూడా ఇప్పటివరకు ఎటువంటి స్థానిక సమావేశాలు కూడా నిర్వహించడం లేదని స్థానిక నాయకత్వం నుంచి సమాచారం. పార్టీ అధ్యక్షులుగా తామున్నామని ఎవరు కూడా ముందుకు వచ్చి ప్రకటనలు చేసుకోలేని పరిస్థితిలో బిజెపి ఉంది అంటే జిల్లా స్థాయిలో ఉన్న నాయకత్వం ఎలా ఉందో అర్థం అవుతుంది అంటున్నారు. ఇదిలా ఉంటే పార్టీలు అసంతృప్తులుగా ఉన్న వారు కొత్తగా నియమితులైన వారి పట్ల అంతగా ఆసక్తి లేక ఇతర పదవుల కోసం ఆరాట పడాల్సిన పరిస్థితి వస్తోంది.

..మిగతా 2లో →



# రాష్ట్రంలో బీజేపీకి ఎదురులేదు

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు
- తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం పలికిన నేతలు, కార్యకర్తలు

**దశ, షాద్ నగర్ :** తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ఎలాంటి ఇబ్బందులు లేవని, పార్టీ బలంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటి సారి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి మహబూబ్ నగర్ వెళుతున్న ఆయనకు షాద్ నగర్ నియోజకవర్గం ముఖద్వారమైనా తిమ్మాపూర్ వద్ద స్థానిక ఎంపీ డీకే అరుణ ఆధ్వర్యంలో పార్టీ నేతలు భారీగా తరలివచ్చి ఆయనను ఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం స్థానికంగా ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో రాంచందర్ రావు, ఎంపీ డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెప్పర్స్ ఫోర్ట్ రిసార్ట్స్‌లో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో

..మిగతా 2వ పేజీలో →

# దేశంలో స్విగ్గీపాలిటిక్స్: సీఎం రేవంత్

**దశ, హైద్రాబాద్ :** దేశ రాజకీయాల్లో ధన ప్రభావం పెరిగి ప్రజాస్వామిక స్ఫూర్తికి ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ధన ప్రభావం తగ్గి విలువలతో కూడి న సిద్ధాంతపరమైన రాజకీయాలు ఉండాలని చెప్పారు. ఈనాడు సిద్ధాంతపరమైన రాజకీ యాలు కాకుండా ఎవరెంత వేగంగా డెలివరీ చేస్తారన్న 'స్విగ్గీ పాలిటిక్స్' తెర మీదకొచ్చాయని, ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర పరిణామమన్నారు. హైదరా బాద్‌లో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ జైపాల్ రెడ్డి పేరిట నెలకొల్పిన స్మారక అవార్డును సీఎం చేతుల మీదుగా ప్రముఖ రచయిత మోహన్ గురుస్వామి కి అందించారు.



ఈ సందర్భంగాసీఎం మాట్లాడుతూ, "జైపాల్ రెడ్డి గారు విద్యార్థి నాయకుడిగా, శాసనసభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా... వివిధ హోదాల్లో ప్రాతినిధ్యం వహించి సుదీర్ఘంగా సిద్ధాంతపరమైన రాజకీయాలు చేశారు.

అంతకు ముందు సదస్సులో 'భారత్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్న సవాళ్లు' అన్న అంశంపై రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సస్మిత్ పాత్ర గారు ప్రసంగించారు. కార్యక్రమంలో క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొ. పురుశోత్తం రెడ్డి గారు, చైర్ పర్సన్ యశస్వీ శోభారాణి గారు, వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ ఎల్ఎస్ గణేష్‌తో పాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారిణి లంచగొండి కాంట్రాక్టర్ల లేఖ

దశ, నల్లగొండ: విద్యుత్ శాఖలో అక్రమ వసూళ్లు కలకలం రేపాయి. సబ్ ఇంజనీర్ సృజన అక్రమ వసూళ్లకు పాల్పడుతుందంటూ కాంట్రాక్టర్ లు ఒక లేఖను విడుదల చేసారు. చేతివాటం చూపనిదే పనులు చేయడం లేదని లేఖలో కాంట్రాక్టర్ లు పేర్కొన్నారు. అనధికార పిర్యాదు పత్రాలను ఎస్ఈ కార్యాలయంలో అంటించారు. పేర్లు చెబితే.. అధికారులు తమకు పనులు ఇవ్వకుండా వేదిస్తారని లేఖలో వెల్లడించారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సబ్ ఇంజనీర్ సృజన పై చర్యలు తీసుకోవాలని భాదితులు డిమాండ్ చేసారు. సదు లేఖ విద్యుత్ శాఖలో వివాదాస్పదంగా మారింది.

### షాద్ నగర్ చౌరస్తాపై ఘోర రోడ్డు ప్రమాదం ట్యాంకర్ ఢీకొని తండ్రి, కూతుళ్ళ దుర్మరణం



దశ, రంగారెడ్డి: షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో శనివారం ఉదయం జరిగిన ప్రమాదంలో తండ్రీ కూతుళ్లు దుర్మరణం పాలయ్యారు. ఓ ట్యాంకర్ నిర్లక్ష్యంగా బైక్ ను ఢీకొట్టడంతో మచ్చేందర్ అతని కూతురు మైత్రి దుర్మరణం పాలయ్యారు. లారీ డ్రైవర్ ప్రస్తుతం షాద్ నగర్ పోలీసుల అదుపులో ఉన్నారు. ఈ విషయమై సీఐ విజయ్ కుమార్ ను వివరణ కోరగా తండ్రి కూతుర్లు ఇద్దరు చనిపోయారని సిఐ తెలిపారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా మచ్చేందర్ తన కూతురు మైత్రిని శంషాబాద్ వర్ధమాన్ కాలేజీకి పంపించేందుకు బస్ స్టేషన్ వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని సిఐ తెలిపారు. శవాలను ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.




# అన్ని ఇజాలపై చర్చ జరగాలి: భట్టి

**దశ నాచారం:** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కా కాశీం అధ్యక్షతన నిర్వహించిన ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టిన ప్రధాని పీవీ నరసింహారావు లాంటి ఎందరో మహానుభావులను యూనివర్సిటీ అందించిందని కొనియాడారు. యూనివర్సిటీలో మార్క్సిజం , మావోయిజం గాంధీయిజం లాంటి అన్ని ఇజాలపై నిరంతరం స్వేచ్ఛాయుత వాతావరణంలో చర్చ జరగాల్సి ఉందన్నారు. దేశ భవిష్యత్తు మార్గదర్శకులుగా విద్యార్థులు తయారు కావాలని సూచించారు. గతంలో మాట ఇచ్చినట్టుగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను పునర్వ్యవస్థీకరించామన్నారు. గ్రూప్ వన్, గ్రూప్ టు లాంటి ఇతర అన్ని రకాల పోటీ పరీక్షలను విజయవంతంగా నిర్వహించామని తెలియజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించి ఉద్యోగాల భర్తీ చేపడతామని అందుకు విద్యార్థులు సన్నద్ధం కావాలని సూచించారు. యూనివర్సిటీ వీసి అభ్యర్థన మేరకు పెండింగ్లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ లకు సంబంధించిన నిధులను మంజూరు చేసినట్లు ఉపముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ వైస్ ఛాన్స్లర్ ప్రొఫెసర్ కుమార్, ప్రొఫెసర్లు కొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి.

దశ
నిజం.. నిర్భయంగా..

02
ఆదివారం
27-7-2025
WWW.
DASHANEWS
.COM





## తార కన్వెన్షన్ యాజమాన్యం అత్యుత్సాహం..

**దశ , పెద్ద అంబర్పేట:** పెద్ద అంబర్పేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తార కన్వెన్షన్ యాజమాన్యం పాలకుల పట్ల అతి ప్రేమను ప్రదర్శించింది. శనివారం రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి తారకన్వెన్షన్ అధికారులు ఎంపిక చేయగా తారకన్వెన్షన్ టీం ఓ ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసింది. అందులో కాబోయే మంత్రి మల్ రెడ్డి రంగారెడ్డి అంటూ ప్రోటోకాల్ కు విరుద్ధంగా పైన ఫ్లెక్సీని తయారు చేసింది. అనంతరం తెలంగాణ ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు గారికి స్వాగతం అంటూ కింది లైన్ లో ప్రింటింగ్ చేసి ఫంక్షన్ హాల్ దగ్గర ఫ్లెక్సీన్ ఏర్పాటు చేసింది. ఇది చూసిన కాంగ్రెస్ శ్రేణులలోనే తార కన్వెన్షన్ చేసిన అత్యుత్సాహాన్ని వేలెత్తి చూపారు. ప్రేమ ఉండాలి కాని ఇంత అతి ప్రేమ ఉండకూడదని కాంగ్రెస్ శ్రేణుల్లోనే చర్చించుకోవడం పలువురిని నవ్వుకునేలా చేసింది.

# నిండుకుండల్లా ప్రాజెక్టులు!

### ప్రాజెక్టులలో పెరుగుతున్న నీటి మట్టాలు.. జలకళను సంతరించుకున్న శ్రీశైలం, నాగార్జున సాగర్





**దశ, హైదరాబాద్, నల్గోండ, మహబూబ్ నగర్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నది పరివాహాక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా వివిధ ప్రాజెక్టులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయి. కర్ణాటకలోని జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, 7 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 1,49,526 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. శ్రీశైలం నుంచి నీటితో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 579 అడుగులుగా కొనసాగుతుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 279 టీఎంసీలుగా కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 120635 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 6598 క్యూసెకులుగా కొనసాగుతుంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులో వరద నీరు ఆశించిన స్థాయిలో రాకపోవటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం గత ఏడాది కంటే తక్కువగా నమోదు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 10.91 అడుగులు(90) టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.68(21) టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సీజన్‌లో 10.71(29 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది.

గోదావరి పరిహాక ప్రాంతమైన మహారాష్ట్రలో భారీ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా 26.05 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695 అడుగులకు చేరుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాలేరు, వైరా, కిన్నెరసాని, తాళి పేరు జలాశయాల్లో కి వరద నీరు వచ్చి చేరుతోంది. వైరా జలాశయం పూర్తిస్థాయికి మించి ప్రవహిస్తుంది, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22 అడుగులకు చేరుకుంది. సింగభూపాలెం చెరువు అలుగు పారుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని జలాశయం నుంచి 2 గేట్లుఎత్తి 8,000 క్యూసెక్కుల నీటిని బయటికి పంపనున్నట్లు జెన్కో అధికారులు ప్రకటించారు. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 407 అడుగులు కాగా, ప్రస్తుత జలాశయం నీటిమట్టం 404.40 అడుగులకు చేరుకుంది. చర్ల మండలంలోని తాళిపేరు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 22, 992 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి 24,905 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నది. గురువారం సాయంత్రం 20 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 26 అడుగులకు చేరుకొని ఇంకా పెరుగుతూనే ఉన్నది. గోదావరి ఎగువన ఉన్న పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 26 అడుగులకు చేరుకోవడంతో 9,32,288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది.

మొదటి పేజీ తరువాయి

## రంగారెడ్డి జిల్లా బిజెపిలో అంతర్గత విభేధాలు?

### ఇతర పార్టీలకు పోటీ ఇవ్వలేకపోతున్న బిజెపి నాయకత్వం...

ఇప్పటికే స్థానిక సంస్థల కోసం కాంగ్రెస్ టీఆర్ఎస్ పూట పోటీగా రంగాలను సిద్ధం చేసుకుంటుండగా బిజెపి పార్టీ మాత్రం ఆ దిశగా ముందుకు వెళ్లలేకపోతోంది. కొంతమంది బిజెపి పార్టీ నుంచి వివిధ స్థాయిలో పోటీ చేసిన వారికి పార్టీలో సరైన సముచిత న్యాయం జరగడం లేదని తెలుస్తోంది. గ్రూపు రాజకీయాల కారణంగా కార్యకర్తలు ఎవరి వైపు వెళ్లాలో తెలియక దిక్కుతోచని పరిస్థితిలో అయోమయంలో పడ్డారు. పార్టీ ప్రతినిధుల వైపు వెళ్లాలా, పోటీ చేసి గెలిచి ఓడిన వారి వైపు వెళ్లాలా అన్న ఆలోచనలు కార్యకర్త ఉన్నాడు అంటే పార్టీలో పార్టీ ప్రతిష్ట కోసం పని చేస్తున్న వారి సంఖ్య ఇట్టే అర్థమవుతుంది. రంగారెడ్డి జిల్లాలో రోజురోజుకు పార్టీలో కార్యకర్తలు దూరం అయ్యే పరిస్థితి వస్తుందన్న విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పటివరకు పూర్తి చేసిన కమిటీలలో కూడా స్థానికంగా పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ లేకుండానే పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పార్టీ పదవులు ఆశించిన వారికి కూడా సామాజిక రాజకీయ అంశాలను పట్టించుకోకుండా జిల్లా అధ్యక్షులు తమ అనుకూల వ్యక్తులకే పట్టం కడుతున్నారన్న విమర్శలు వస్తున్నాయి. పార్టీలో ప్రస్తుతం కుల రాజకీయాలు కూడా ఎక్కువ అవుతున్నాయని పార్టీ వర్గాలు బహిరంగ విమర్శలు చేస్తున్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన వాటిలో కొంతమందికి ప్రజల్లో ఎటువంటి అవగాహన లేకపోయినా పార్టీ పదవులు ఇచ్చారన్న విమర్శలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటికైనా బిజెపి ఉన్నత పార్టీ ప్రతినిధులు జోక్యం కల్పించుకుని రంగారెడ్డి జిల్లాలో పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలను తొలగించి పార్టీ ప్రతిష్ట కోసం కులాలను పట్టించుకోకుండా స్థానిక సంస్థలలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తెలంగాణలో ఇప్పుడిప్పుడే పుంజుకుంటుంది బిజెపి అనుకుంటున్న సమయంలో ఎటువంటి చిన్న కారణాలతో పార్టీని వెనుక పడేసేవారు కూడా అధికంగానే ఉన్నట్లు బహిరంగ విమర్శలు వస్తున్నాయి.

### రాష్ట్ర అధ్యక్షుని ప్రకటనే రంగారెడ్డి జిల్లా నుంచి..



జిల్లాలో ఉన్న దాదాపు 40 కమిటీల గాను ఇప్పటికే 30 పూర్తయ్యాయి. మరో 15 కమిటీలు మూడు నాలుగు రోజులలో కంప్లీట్ చేస్తున్నాం. అందర్నీ సమన్వయం చేసుకుంటూనే ముందుకు వెళ్తున్నాం. రాష్ట్ర అధ్యక్షుని ప్రకటన కూడా రంగారెడ్డి జిల్లా నుంచి జరగడానికి చూస్తుంటే మా జిల్లాలో ఉన్న కోఆర్డినేషన్ అందరికీ అర్థమవుతుంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ సీటును బిజెపి కైవసం చేసుకుంటుంది. చిన్న, పెద్ద , పాత , కొత్త వారందరిని కలుపుకొని పోయి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నాం. రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి ముఖ్యపాత్ర వహిస్తుంది అనడంలో సందేహం లేదు. అంతర్గతంగా కానీ బహిర్గతంగా ఎటువంటి సమస్యలు మా పార్టీలో లేవు. మీగత కమిటీలు పూర్తికావడానికి కొన్ని టెక్నికల్ సమస్యలున్నాయి. ఆ టెక్నికల్ సమస్యలను కూడా పూర్తి చేసుకుని 15 రోజుల్లో జిల్లాలో పూర్తిగా అన్ని కమిటీలు పూర్తి చేసుకుంటున్నాం.

**..: రాజ్ భూపాల్ , రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు :..**

## రాష్ట్రంలో బీజేపీకి ఎదురులేదు

**మొదటి పేజీ తరువాయి**

ఆయన కార్యకర్తలతో కలిసి అల్పాహారం స్వీకరించారు. అంతకముందు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో పాటు ఎంపీ డీకే అరుణను గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంతే బాబయ్య, శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కట్ట సుధాకర్, మహేందర్, పాపారావు, దేపల్లె అశోక్ గౌడ్, పవన్ కుమార్, వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, నరసింహ గౌడ్, రణధీర్ గౌడ్, మహేందర్ రెడ్డి, అశోక్, వంశీకృష్ణ, మురళి, లక్ష్మీకాంత రెడ్డి, అరవింద్, ఎదిర రాజు, సీనియర్ నేతలు, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ...

**మొదటి పేజీ తరువాయి**

జరగాలని, మెరుగైన రోడ్లు, మౌలిక సదుపాయాలు ఉండాలని మంత్రులతో, అధికారులతో మాట్లాడి నిధులను తెచ్చుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నాడని ఎమ్మెల్యే పై ప్రశంసలు జల్లు కురిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి మద్దతు తెలపాలని సంక్షేమాలను చూసి ఆయన వెంటనే ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించానని అర్హులందరికీ పథకాలు అందుతాయన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములను అన్యాయక్రాంతం చేసి.. ఒక వైపు ఫార్మాసిటీ అని.. మరోవైపు కబ్జాలు చేశారని ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా చెందిన భూములు చాలా విలువైనవని అన్యాక్రాంతమైన భూములను రక్షించి.. పేదలకు పంచుతామన్నారు. కబ్జాదారుల కబంద హస్తాల నుంచి భూములను కాపాడుతానని అన్నారు. గతంలో మహిళ గ్రూపుల సభ్యులను పట్టించుకోలేదని.. కాంగ్రెస్ ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి మహిళలను కోటీశ్వరులను చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్ చైర్మన్ సీహెచ్ భాస్కరచారి, డీఎస్‌వో వనజా, డీపీఆర్‌వో శ్రీకాంత్, కందుకూరు ఆర్డీవో జగదీశ్, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి, పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ కమీషనర్ ఎస్. రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో మధుసూదన చారి సంబంధిత అధికారులు, పెద్ద అంబర్పేట్ మున్సిపల్ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి ,మాజీ తాజా ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జపం చేస్తున్న హిందూ వ్యతిరేకి రాహుల్

### ఓబీసీ వ్యతిరేకి రేవంత్ రెడ్డి... : మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్



**దశ, హైదరాబాద్:** హిందూ వ్యతిరేకుడైన రాహుల్ గాంధీ, ఓబీసీ వ్యతిరేకుడైన రేవంత్ రెడ్డి ఇద్దరూ కలసి, బీసీ జపం చేస్తూనే, ఒకరు దేశ విభజన కోసం, మరొకరు హిందూ విభజన కోసం కుట్ర పన్నుతున్నారని మాజీ ఎంపీ డా.బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు.శనివారం బిజెపిఉ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూగతంలో యూపీఏ హయాంలో కులగణన చేయలేదు. బీసీలకు అన్యాయం చేశాం, ద్రోహం చేశాం. చేసిన సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సస్ బహిర్గతం చేయలేదు. ఆ తప్పంతా తనదేనని నిన్న ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రకటన చేశారు.అదే విధంగా, మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి.. పేరుకు తెలంగాణ ముఖ్యమంత్రి అయినా, ఉండేది ఎక్కువగా ఢిల్లీలోనే. రేవంత్ రెడ్డి గారికి “ఢిల్లీ కీ హవా - మోదీ కా దవా బహుత్ అచ్ఛా లగ్తా హై.” అందుకే ఆయన తరచూ ఢిల్లీలో కూర్చుంటారు.మోదీ గారు లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. అందుకే అంటారు. ఎవ్వరూ పుట్టగానే “నేను బీసీ”, “నేను ఓసీ”, “నేను ఎస్సీ” అనే సర్టిఫికెట్‌తో తల్లి గర్భం నుంచి రావడం లేదు. రాహుల్ గాంధీ గారు ఒకసారి చరిత్ర పుస్తకాలు చదివితే తెలుస్తుంది.1955 నుండి 1979 వరకు రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరా గాంధీ గారు బీసీల పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. కనీసం ఒక్క కమిషన్ అయినా వేయలేదు. ఇది వాస్తవం కాదా? జవాబు చెప్పాలని డిమాండ్ చేసారు..1980 నుంచి 1989 వరకు ఇందిరా గాంధీ మరియు రాజీవ్ గాంధీ గారు.. ఇద్దరూ ప్రధానమంత్రులుగా ఉన్నా, మండల్ నివేదికను బుట్టదాఖలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయాక వీపీ సింగ్ గారు 1990లో మండల్ రిజర్వేషన్ అమలు చేశారు.అయితే, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన "ఇందిరాసా" అనే ఎన్జీఓ సుప్రీంకోర్టులో కేసు వేసింది. వీపీ సింగ్ గారు 27% ఓబీసీ రిజర్వేషన్ ప్రవేశపెట్టినప్పుడు రాజీవ్ గాంధీ గారు... ఈ రిజర్వేషన్లు భారత దేశాన్ని విభజిస్తాయి. ఐ యామ్ డెడ్ అగెయినెస్ట్ రిజర్వేషన్ ఫర్ ఓబీసీస్ అంటూ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఓబీసీ రిజర్వేషన్‌లో ఎకనామిక్ క్రైటీరియా, క్రీమీ లేయర్ అనే కాన్సెప్ట్ తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? ఎవ్వరికీ లేని ఈ నిబంధనలు తీసుకువచ్చింది కాంగ్రెస్సే.ఓబీసీలకు 27% రిజర్వేషన్ అమలు చేయాలనీ, నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పుడు... రాజ్యాంగ హోదా ఇవ్వకుండా 23 సంవత్సరాలు ఆలస్యం చేసింది ఎవరు? బీసీల ప్రగతికి, రిజర్వేషన్ అమలుకు అడ్డుపడ్డది కాంగ్రెస్ పార్టీ కాదా?2018లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, మోదీ గారు సాక్షాత్తూ మొదటి బీసీ ప్రధానమంత్రి అయిన తరువాత, నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్‌కు రాజ్యాంగ హోదా కల్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి గంగాపురం వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, కిసాన్ మోర్చా నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నీళ్ల కోసం మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం

### బనకచర్లపై చంద్రబాబు, రేవంత్‌కు హరీశ్ వార్నింగ్



**దశ, హైదరాబాద్:** గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

**రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు...**

సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు.ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళ్లు ఆంధ్రాకు.. నిధులు దిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు.

## యాదాద్రి దగ్గర ఘోర ప్రమాదం: ఇద్దరు డీఎస్పీలు దుర్మరణం.



**దశ, నల్గోండ:** విజయవాడ నుంచి హైదరాబాద్ వస్తున్న క్రమంలో హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదం నింపింది. ఓ కేసు విచారణ కోసం ఏపీకి చెందిన ఇద్దరు డీఎస్పీలు, ఒక ఏఎస్పీ హైదరాబాద్ బయల్దేరారు. విజయవాడ నుంచి వస్తున్న వారి కారు యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండలం ఖైతాపూర్ వద్ద ప్రమాదానికి గురైంది. వేగంగా వస్తున్న స్కార్పియో వాహనం ఎదురుగా ఉన్న లారీని ఓవర్ టేక్ చేయబోయింది. ఈ క్రమంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. స్థానికులు స్పందించి వారిని తీసేసరికి ఇద్దరు డీఎస్పీలు చనిపోయి ఉన్నారు. మిగతా ఇద్దరు తీవ్రగాయాలతో పడి ఉన్నారు. వెంటనే ఆసుపత్రికి తరలించారు. వారిలో ఒక ఏఎస్పీ పరిస్థితి విషమంగా ఉన్నట్టుచెబుతున్నారు. చనిపోయిన డీఎస్పీలు చక్రధర్‌రావు, శాంతా రావుగా గుర్తించారు. గాయపడిన ఏఎస్పీ ప్రసాద్ పరిస్థితి విషమంగా ఉంది. బండి నడిపిన నర్సింగరావుకి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను కామినేని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలిని రాచకొండ సీపీ సుధీర్ బాబు పరిశీలించారు.

## ఎంత పనిచేశావ్ ప్రొఫెసర్!

**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ జేఎన్‌టీయూలో ఓ ప్రొఫెసర్ చేసిన పొరపాటుతో 138 మంది విద్యార్థులు తమ చివరి సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ సబ్జెక్టు జవాబు పత్రాలను తప్పు ప్రశ్నపత్రంతో దిద్దడమే దీనికి కారణం. ఓ విద్యార్థి ఫిర్యాదుతో తప్పును గుర్తించిన అధికారులు, సరిచేసిన ఫలితాలను ప్రకటించారు. దీంతో ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు, అయితే ప్రొఫెసర్ నిర్లక్ష్యంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. .వివరాల్లోకి వెళితే.. గత నెలలో జరిగిన జేఎన్‌టీయూ బీటెక్ నాలుగో ఏడాది రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఈ నెల 17న విడుదల చేశారు. ఈ ఫలితాల్లో చివరి ఏడాదిలో ఉండే క్రెడిట్ బేస్డ్ సబ్జెక్ట్ ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ లో శ్రీదత్త, మల్లారెడ్డి, షాదన్ కాలేజీలకు చెందిన 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఇంజినీరింగ్ చివరి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు ఫెయిల్ అవ్వడం వారిని తీవ్ర మనోవేదనకు గురిచేసింది. దీనివల్ల తమ భవిష్యత్తు, ఉన్నత విద్య అవకాశాలు దెబ్బతింటాయని ఆవేదన చెందారు.ఓ కాలేజీకి చెందిన ఒక విద్యార్థికి ఈ ఫలితాలపై అనుమానం వచ్చి జేఎన్‌టీయూ పరీక్షల విభాగానికి మెయిల్ చేశాడు. EIA సబ్జెక్టులో ఇంతమంది ఫెయిల్ అవ్వడానికి అవకాశం లేదని, మరోసారి ఫలితాలను చెక్ చేయాలని కోరాడు. దీంతో అప్రమత్తమైన అధికారులు ఫలితాలను తనిఖీ చేయగా.. నిజంగానే 138 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు గుర్తించారు. ఆ తర్వాత వారి జవాబు పత్రాలను పరిశీలించగా.. వాటిని దిద్దిన ప్రొఫెసర్ ఘోరమైన పొరపాటు చేసినట్లు తేలింది. పరీక్ష ఉదయం, సాయంత్రం రెండు సెషన్లలో వేర్వేరు ప్రశ్నపత్రాలతో నిర్వహించారు. అయితే ఆ ప్రొఫెసర్ ఉదయం ప్రశ్నపత్రంతోనే సాయంత్రం సెషన్ జవాబు పత్రాలను కూడా దిద్దినట్లు గుర్తించారు. ఈ తప్పిదాన్ని గుర్తించిన వెంటనే.. అధికారులు సాయంత్రం ప్రశ్నాపత్రంతో జవాబు పత్రాలను మళ్ళీ దిద్దించారు. ఫలితంగా, ఫెయిల్ అయిన విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు.

దశ
నిజం.. నిర్భయంగా..

03
ఆదివారం
27-7-2025
WWW.DASHANEWS.COM



శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్ల గూడ రోడ్ లో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మి ఫాస్ట్ ఫ్యూల్ బంకును మాజీమంత్రి,ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డితో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, బుర్కుంట సతీష్ కొనమల శ్రీను, గౌస్ బాష, కొమ్మ గోపాల్ మామిళ్ళ మల్లేష్, కిస్మత్పూర్ మహేష్, బోర్ కొట్ట మహేష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.
(దశ, శంషాబాద్)

# విద్య ద్వారా మాత్రమే పేదరికం నిర్మూలన సాధ్యం

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.
- సిరిసిల్ల జిల్లా కలెక్టర్ పని తీరు ప్రశంసించిన బీసి, రవాణా శాఖ మంత్రి



**దశ, రాజన్న సిరిసిల్ల:** విద్య ద్వారా మాత్రమే పేదరికంను నిర్మూలించవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.ఇల్లంతకుంట మండలం రహింఖాన్ పేట గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ తరగతులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ప్రారంభించారు. మాడల్ స్కూల్ లో విద్యార్థులకు కలెక్టర్, ఎమ్మెల్యే మ్యాథ్స్, తెలుగు, అకౌంటింగ్ ఇంగ్లీష్ పాఠాలను బోధించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు.కిచెన్ షెడ్డు ను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం రుచిగా వండి వడ్డించాలని తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ఏ జిల్లాలో లేనివిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలెక్టర్ చోరువతో ప్రత్యేకంగా ఆన్ అకాడమీ ద్వారా ఆన్ లైన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారని తెలుసుకున్న బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పోన్నం ప్రభాకర్ సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను ఫోన్ ద్వారా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,విద్య ద్వారా మాత్రమే పేదరికం తగ్గిపోతుందని బలంగా విశ్వసిస్తూ పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. శనివారం, ఆదివారం, సెలవు రోజుల్లో కూడా విద్యార్థులు కొంత సమయం చదువు కోసం వెచ్చించాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ మంచి కళాశాలలో చేసేందుకు ప్రవేశ పరీక్ష రాయాల్సి ఉంటుందని అన్నారు. ప్రస్తుతం బాగా చదువుకుంటేనే జీవితం బాగా ఉంటుందని అన్నారు. అనంతరం పాఠశాలలో మోటర్ సమస్య ఉందని కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకొని రాగా, అవసరమైన 1.5 హెచ్.పి మోటర్ , ఇతర అవసరాలకు, మరమ్మతులకు, సమస్యలు పరిష్కారానికి నిధులను మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం దివ్యాంగుల ఆర్థిక పునరావాసం క్రింద డి.భాగ్యలక్ష్మి , ఇల్లంతకుంట బ్యాంగిల్ స్టోర్స్ కంగన్ హాల్ పెట్టుకోవడం కోసం రూపాయలు 50,000 నాన్ బ్యాంకింగ్ 100% సబ్సిడీతో కూడిన లోన్ మంజూరు చేసి చెక్ అందచేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం,తహాసిల్దార్, ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ దారులందరికీ ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికేట్ జారీ

- ఆస్తి పన్ను వసూలు లక్ష్యం సాధించాలి: కమిషనర్ ఆర్ వి కర్ణన్

**దశ, హైదరాబాద్ :** నాన్ - రెసిడెన్షియల్ ప్రాపర్టీ, ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ జారీ తో పాటు ఫీజు వసూలు బాధ్యత సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లదే అని జీహెచ్ఎంసీ కమీషనర్ ఆర్.వి.కర్ణన్ తేల్చి చెప్పారు. శనివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆస్తిపన్ను వసూలు, ట్రేడ్ లైసెన్స్, పెండింగ్ కేసుల పై కమీషనర్ ఆర్.వి.కర్ణన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 3.5 లక్షల నాన్ - రెసిడెన్షియల్ ప్రాపర్టీ లు ఉన్నాయన్నారు. అన్ని నాన్ - రెసిడెన్షియల్ ప్రాపర్టీ లకు ట్రేడ్ లైసెన్స్ సర్టిఫికెట్ జారీ చేయాలన్నారు. ప్రతి వారం జోనల్ కమీషనర్లు తమ పరిధిలో ఎన్ని నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ లు ఉన్నాయి, ఎన్నింటికి ట్రేడ్ లైసెన్స్ జారీ పన్ను వసూలు పురోగతిని తెలిపే వివరాలు అందించాలన్నారు. నాన్ రెసిడెన్షియల్ ప్రాపర్టీ దారులు అందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకునేలా చూడాలన్నారు. గత సంవత్సరం జులై నెలలో ఆస్తి పన్ను లక్ష్యం సాధింపులకు అనుగుణంగా ఈ నెలలో కూడా అంతకు తగ్గకుండా ఆస్తి పన్ను వసూలు చేయాలన్నారు. టాక్స్ వసూలు ద్వారానే ఉద్యోగులు నెలసరి వేతనాలు తో పాటుగా మౌలికసదుపాయాలు కల్పించడం జరుగుతున్నా నేఒస్థ్యంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు వసూలు చేయాల్సిందే నాని అందుకు డిప్యూటీ కమిషనర్లు బాధ్యత అన్నారు

ఇదే సమావేశంలో అన్ని రకాల కోర్టు కమిషనర్ జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ సమీక్ష నిర్వహించారు. అన్ని రకాల కోర్టు కేసులను త్వరగా క్లియర్ చేసేందుకు జోనల్ స్థాయిలో వారంలో ఒకరోజు తప్పనిసరిగా సమీక్షించాలని జహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ జోనల్ కమిషనర్ లను ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో కోర్టు కేసుల పరిష్కారంపై డిప్యూటీ కమిషనర్ లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. హైకోర్టు జారీ చేసిన పెండింగ్ ఆదేశాలను సమీక్షించి, నిర్ణీత సమయంలోపు ఆదేశాలను పాటించేలా వివరణ ఇవ్వాలని చెప్పారు. నిర్దేశిత సమయంలోగా కౌంటర్ అఫిడవిట్ ను దాఖలు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ (లీగల్ ) సత్యనారాయణ, జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, భోర్ఖడే హేమంత్ సహదేవరావు, రవి కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ దాడులను అరికట్టాలి

- తెలంగాణ క్రిస్టియన్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్ గడ్డం అశోక్

**దశ నాచారం:** తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవుల తగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ క్రిస్టియన్ స్టూడెంట్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గడ్డం అశోక్ అన్నారు. శనివారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద క్రైస్తవులపై దాడులకు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గడ్డం అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందులో బైబిల్ ను తలగబెట్టి క్రైస్తవులపై దాడులు రాజ్యాంగ విరుద్ధమని దాడికి పాలుపడ్డ మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేసి చట్టపైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెక్యులర్ పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవులపై దాడులు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ పైన ఉందని అన్నారు.

## "నీచపు ఆరోపణలు కాదు, సాక్ష్యాలతో ఆధారాలు చూపెట్టు"

- కౌశిక్ రెడ్డిపై ప్రణవ్ ఫైర్

దశ, హుజూరాబాద్ : హుజూరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఒడితల ప్రణవ్, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మహిళలను అడ్డుపెట్టుకొని గెలిచి, అదే మహిళల పట్ల అనుచితంగా మాట్లాడటం సిగ్గుచేటని ఆయన ఆరోపించారు. కౌశిక్ రెడ్డి ఇకపై "కచరా రెడ్డి" గా పిలవబడతారని ప్రణవ్ పేర్కొన్నారు. కౌశిక్ రెడ్డి ఆరోపణలు చేయడం మానుకొని, వాటికి సంబంధించిన ఆధారాలు చూపాలని ప్రణవ్ డిమాండ్ చేశారు. హద్దులు దాటి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హుజూరాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, కౌశిక్ రెడ్డి హైదరాబాద్‌లోని అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్ పనిచేస్తున్నారని ప్రణవ్ ఎద్దేవా చేశారు. ఉద్యోగాల పేరుతో కౌశిక్ రెడ్డి డబ్బులు వసూలు చేసిన చరిత్ర ఉందని, దీనిపై కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధారాలు చూపించారని ప్రణవ్ గుర్తు చేశారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులు బీఆర్ఎస్ నాయకులేనని, తమ నాయకులను అడిగితే ఈ విషయం తెలుస్తుందని ఆయన అన్నారు. తన పేరు కోసం ఇంట్లోని వారిని కూడా ఫోన్ ట్యాపింగ్‌లోకి లాగడం కౌశిక్ రెడ్డి నీచ చరిత్రకు నిదర్శనమని ప్రణవ్ ఆరోపించారు.

# హుజురాబాద్ బీసీ గురుకులంలో ఎలుకల బెడద

- నలుగురు విద్యార్థులకు గాయాలు






**దశ , హుజురాబాద్ :** పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల (సైదాపూర్)లో అపరిశుభ్ర వాతావరణం కారణంగా ఎలుకల బెడద తీవ్రమైంది. ఉదయం ఓ గదిలో ఎలుక చొరబడి నలుగురు విద్యార్థులను కరిచింది. ఈ సంఘటన విద్యార్థుల తల్లిదండ్రుల్లో ఆందోళన నింపింది. సైదాపూర్ మండలంలో ఏర్పాటు చేయాల్సిన ఈ గురుకుల పాఠశాలకు అక్కడ సరైన భవనం లేకపోవడంతో, గత కొంతకాలంగా హుజురాబాద్‌లోని ఓ అద్దె భవనంలో దీన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాల ఆవరణలో రైస్ మిల్లు ఉండటం, చుట్టుపక్కల చెత్తాచెదారం పేరుకుపోవడంతో ఎలుకల సంఖ్య విపరీతంగా పెరిగిందని తెలుస్తోంది. ఇదే అపరిశుభ్ర వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారింది. ఎలుక కాటుకు గురైన విషయం పాఠశాలకు వచ్చిన ప్రిన్సిపాల్ రాణి దృష్టికి విద్యార్థులు తీసుకురాగా, ఆమె వెంటనే స్పందించారు. గాయపడిన నలుగురు విద్యార్థులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అంతేకాకుండా, ఆ గదిలో ఉన్న ఇతర విద్యార్థులందరికీ కూడా చికిత్సలు చేయించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

**గురుకుల పాఠశాల సందర్శన:**

హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లిలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే బాలుర గురుకుల పాఠశాలను శనివారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా వంటగది, స్నానాల గదులు, వసతిగృహం పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా వంట చేసే సిబ్బందికి పరిశుభ్రతపై తగిన సూచనలు చేశారు. అనంతరం, ఇటీవల ఎలుకలు కరిచిన విద్యార్థులను పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. వసతిగృహంలో తక్షణమే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, విద్యార్థులకు అవసరమైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణికి కీలక సూచనలు చేస్తూ, పిల్లలను ఎలుకలు, పాముల బారి నుండి కాపాడటానికి వసతిగృహంలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణతో పాటు ఎలాబోతారం పల్లె దవాఖాన వైద్యురాలు డాక్టర్ మీనాక్షి, జిల్లా ఆరోగ్య విద్యాధికారి పంజాల ప్రతాప్, సామాజిక ఆరోగ్య కార్యకర్త శ్యామ్ పాల్గొన్నారు.

# పార్కులను అభివృద్ధి చేస్తాం

- జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్



**దశ, ఎల్బీనగర్:** వనస్థలిపురం డివిజన్‌లోని ఇంజినీర్స్‌కాలనీ పార్క్‌ను కొందరు కబ్జాచేసి వినాయక మంటపాలు కడుతున్నారని కాలనీ వాసులు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో శనివారం జీహెచ్ఎంసీ ఎల్బీనగర్‌జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి వనస్థలిపురం డివిజన్ ఇంజినీర్స్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, డివిజన్ లోని కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి పార్కుని పరిశీలించారు. ఇంజినీర్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ మహిళలు జోనల్ కమిషనర్‌తమ కాలనీలోని సమస్యలను వివరించారు. మల్లికార్జున నగర్ అసోసియేషన్ నాయకులు ప్రేమ్ కుమార్, నిరంజన్, ఆర్టీసీ కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముకుంద రాజు , క్రిస్టియన్ కాలనీ ప్రెసిడెంట్ హరీందర్ రెడ్డి, శక్తి నగర్ కాలనీవాసులు జోనల్ కమిషనర్ కు తమ కాలనీల పరిధిలోని సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్‌హేమంత్‌కేశవ్‌పాటిల్ మాట్లాడుతూ.. సమస్యలన్నింటినీ త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కబ్జాకు గురైన పార్కుని అతి త్వరలోనే పూర్తిస్థాయిలో పార్కుగా తీర్చిదిద్ది, అవైలబుల్ గా జిమ్ కూడా శాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. పార్కు స్థలం అన్యాక్రాంతం కాకుండా వెంటనే చర్యలు తీసుకుని, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కార్పొరేటర్‌వెంకటేశ్వర్‌రెడ్డికి ఈ సందర్భంగా కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామారావు, బీజేపీ నాయకుడు వాసు చౌదరి ఎల్బీనగర్ సర్కిల్‌డీసీ కె. మల్లికార్జున రావు, ఈఈ కార్తీక్ , డీఈ ఎండీ రఫీ, ఏఈ విగ్నేశ్వరి, ఏఈ యూబీడీ మేనేజర్ శ్రీనివాస్ , వర్క్ ఇన్‌స్పెక్టర్‌రమేశ్,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు

- రాచకొండ సీపీ సుధీర్ బాబు

**దశ, ఎల్బీనగర్ :** బాలికలు, మహిళలను వేధించే పోకిరీలను రాచకొండ షీ టీమ్స్ పోలీసులు వదిలిపెట్టే ప్రసక్తి లేదని, మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, మెట్రో స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో తిరుగుతూ షీ టీమ్స్ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారని, పోకిరీలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తూ.. వారిని, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇస్తున్నారని తెలిపారు. రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్, షీ టీమ్స్ ఆధ్వర్యంలో ఈవ్ టీజర్లకు శనివారం రాచకొండ క్యాంప్ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మహిళలను వేధింపులకు గురిచేస్తున్న 198 (మేజర్స్83, మైనర్స్115) మందిని షీ టీమ్స్ పట్టుకున్నారు. వారికి ఎల్బీనగర్ క్యాంపు కార్యాలయంలో (ఉమెన్ సేఫ్టీ ఆఫీసు) కౌన్సిలర్స్ తో కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ నెల తేదీ 1 నుంచి 15 తేదీ వరకు 229 ఫిర్యాదులు వచ్చినట్లు వివరించారు. ఫోన్ల ద్వారా వేధించినవి 40, సోషల్ మీడియా ద్వారా వేధించినవి 85 , నేరుగా వేధించినవి - 104, వాటిలో క్రిమినల్ కేసులు5, పెట్టి కేసులు74, 122 మందికి కౌన్సిలింగ్ ఇచ్చినట్లు ఉమెన్ మెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషారాణి తెలిపారు. కార్యక్రమంలో ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి.ఉషా రాణి, ఇన్ స్పెక్టర్లు ఎం.ముని, జి. అంజయ్య, అడ్మిన్ ఎస్సై రాజు, షీటీమ్స్ సిబ్బంది, కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

## రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేస్తాం

- శాశ్వత బ్రిడ్జి నిర్మాణం కు ప్రతిపాదనలు



**దశ, ఎల్లారెడ్డిపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట నుండి కోరుట్లపేట కు వెళ్లే రహదారి లో గల జంగమొని పట్టే కాలువ వద్ద ఇటీవల కురిసిన వరుస వర్షాల కారణంగా కల్వర్ట్ వద్ద గల రోడ్డు దెబ్బతిన్నది.ఇట్టి విషయం స్థానిక మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మహేందర్ రెడ్డి పంచాయతీ రాజ్ అధికారులతో మాట్లాడి ఇట్టి సమస్య కు పరిష్కారం చూపాలని చెప్పగా పంచాయతీ రాజ్ డి ఈ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి ప్రస్తుతం రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేస్తామని అధికారులు అన్నారు.శాశ్వతంగా బ్రిడ్జి నిర్మాణం కోసం అంచనాలు తయారు చేయాలని కేకే మహేందర్ రెడ్డి చెప్పారని బ్రిడ్జి నిర్మాణం కోసం అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపిస్తామని అధికారులు తెలిపారు. డి ఈ వెంట పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఏ ఈ శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు పందిర్ల శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.